దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం: మౌలానా ఆజాద్‌ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో దూరవిద్యా కోర్సులలో అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నామని 'మనూ' సెంటర్‌ ఫర్‌ డిస్టెన్స్‌ అండ్‌ ఆన్‌లైన్‌ ఎడ్యుకేషన్‌ (సీడీఓఈ) డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ మహ్మద్‌ రజావుల్లాఖాన్‌ శుక్రవారం తెలిపారు. దూరవిద్య విధానంలో పోస్టుగ్రాడ్యుయేట్‌, అండర్‌ గ్రాడ్యుయేట్‌, డిప్లొమో, సర్టిఫికెట్‌ కోర్సులలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్‌ ఫీజు నవంబర్‌ 14వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఎంఏ(ఉర్దూ, హిందీ, అరబిక్‌, హిస్టరీ, (ఇస్లామిక్‌ స్టడీస్‌), బీఏ, బీకామ్‌, బీఎస్సీలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నామన్నారు. బీఎస్సీ(లైఫ్‌ సైన్సెస్‌), బీఎస్సీ(భౌతికశాస్త్రం) డిప్లొమో ఇన్‌ జర్నలిజమ్‌ అండ్‌ మాస్‌ కమ్యూనికేషన్‌, టీచ్‌ ఇంగ్లిష్‌, ఎర్లీ చైల్డ్‌ హుడ్‌కేర్‌ అండ్‌ ఎడ్యుకేషన్‌, స్కూల్‌ లీడర్‌షిప్‌, మేనేజిమెంట్‌, ఎంప్లాయబిలిటీ స్కిల్స్‌, ఇంగ్లిష్‌ ద్వారా ఉర్దూలో ప్రావీణ్యం, ఫంక్షనల్‌ ఇంగ్లిష్‌లో సర్టిఫికెట్‌ వంటి కోర్సులు అందుబాటులో ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు కోసం స్టూడెంట్‌ సపోర్ట్‌ యూనిట్‌(ఎస్‌ఎస్‌యూ) హెల్ప్‌లైన్‌ల కోసం 040-23008463 లేదా 040-23120600 (ఎక్స్‌టెన్షన్‌ 2207, 2208)లో సంప్రదించాలని ఆయన సూచించారు.

సండే ఈవినింగ్‌ టాక్‌

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్‌ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్‌ టాక్‌' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా 'ఇంపార్టెన్స్‌ ఆఫ్‌ డెంటల్‌ హెల్త్‌ ఫర్‌ జనరల్‌ హెల్త్‌' అనే అంశంపై డాక్టర్‌ సుహాస్‌ తర్లపల్లి ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు.మరిన్ని వివరాలకు ఫోన్‌ నంబర్‌ 040-23001234లో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

దీపావళి వేడుకలు



టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో..

రాయదుర్గం: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో గురువారం రాత్రి దీపాలు వెలిగించారు. దీపాలతో ఓమ్‌, స్వస్తిక్‌ ఆకారంలో దీపాలు వెలిగించారు. షిర్డీ సాయిబాబా, గణపతి, దత్తాత్రేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆలయ అర్చకులు ఎస్‌ఎస్‌ఎస్‌వి శర్మ, నాగవికాస్‌ల పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు.

ఇరుకు కల్వర్టుతో ఇబ్బందులు



లింగంపల్లి రైల్వే స్టేషన్‌ 6 ప్లాట్‌ఫారం నుంచి భెల్‌ ఎంఐజీ కాలనీకి వెళ్లే రోడ్డులో ఉన్న కల్వర్టు

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే స్టేషన్‌ నుంచి భెల్‌ ఎంఐజీ కాలనీ రోడ్డులోని కల్వర్టు ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. 6వ ప్లాట్‌ ఫారం నుంచి వెళ్లే ఈ రోడ్డులో హుడా ట్రేడ్‌ సెంటర్‌ సమీపంలో ఉన్న ఈ కల్వర్టుతో ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూల్‌ బస్సులు, ప్రయాణికుల వాహనాలతో ట్రాఫిక్‌ జాం అవుతోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కల్వర్టు విస్తరించేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

మియాపూర్‌: ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పీఏసీ చైర్మన్‌, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్‌కి చెందిన నాగమ్మ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.1,50,000 సీఎంఆర్‌ఎఫ్‌ మంజూరు పత్రాన్ని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌ యాదవ్‌, కాశీనాథ్‌ యాదవ్‌, సైదేశ్వర్‌ రావు, రాజేష్‌, కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



చందానగర్‌: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. శుక్రవారం ఉదయం 7.34 గంటలకు నల్లగండ్ల రవీందర్‌రెడ్డి ఫంక్షన్‌ హాల్‌ పక్కన కృష్ణ టిఫిన్‌ సెంటర్‌ వద్ద ఓ వ్యక్తి (65) పడి ఉండడాన్ని హోటల్‌ నిర్వాహకులు గమనించారు. వెంటనే చందానగర్‌ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్‌ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతను ఎర్రషర్ట్‌, బ్లూకలర్‌ లుంగీ ధరించాడని పోలీసులు తెలిపారు.

అయ్యప్పలకు నిత్య భిక్ష ఏర్పాటు

మణికొండ: అయ్యప్ప మాలధారులకు మణికొండ శివాలయం ఆవరణలో నిత్య అన్నదానంను ప్రారంభించామని మణికొండ మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌, గురుస్వామి కె. నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ అన్నదానం డిసెంబర్‌ 14వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర పనులపై బయట తిరిగే అయ్యప్ప మాలధారులు నిత్య భిక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మణికొండ దేవాలయాల కమిటీ చైర్మన్‌, గురుస్వామి సి.రాజేందర్‌గౌడ్‌, గురుస్వామి కె. ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బి.శ్రీరాములు, బాలరాజు, శ్రీనివాస్‌, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్తీకం.. శివోహం



జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం



గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రం

రాయదుర్గం: కార్తీకమాసం ప్రారంభమైంది. తెల్లవారుజాము నుంచే శివయ్యకు పూజలు, అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక అలంకారాలు మొదలయ్యాయి. గచ్చిబౌలి డివిజన్‌లోని కాలనీలు, బస్తీలలోని ఆలయాల్లో కార్తీక మాసోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.శనివారం నుంచి డిసెంబర్‌ 1వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌ ఆలయంలో..సాయిదత్త గణపతి ఆలయంలో..శివసాయిక్షేత్రంలో వేడుకలు జరగనున్నాయి.

◆ గచ్చిబౌలి జీపీఆర్‌ఏక్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో రోజు 6.30 గంటల నుంచి మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, అష్టోత్తర పూజ, అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.రోజూ సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపం (పూజ) పెట్టేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా నవంబర్‌ 15వ తేదీన కార్తీక పౌర్ణమి రోజున సత్యనారాయణస్వామి వ్రతాన్ని 11 గంటలకు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణ ప్రదక్షిణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 19వ తేదీన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహిస్తారు, రాత్రి 7 గంటలకు జ్యోతిర్లింగార్చన కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. అలాగే గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో నవంబర్‌ 4, 11, 18, 25 తేదీలలో ఉదయం 5 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నవంబర్‌ 5న నాగులచవితి, 19న సంకష్టహర గణపతి అభిషేకం, బెల్లంతో ప్రత్యేక అలంకారం, 26న ఏకాదశ మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, రుద్రహోమం 108 సార్లు నిర్వహిస్తారు. 29న మాసశివరాత్రిని పురస్కరించుకొని కాశీవిశ్వేశ్వరస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకం, అన్నాభిషేకం అలంకారం, ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపం, రాత్రి 7 గంటలకు శివాలయం మండపంలో దీపాలంకరణ కార్యక్రమం నిర్వహిస్తారు. కాగా నానక్‌రాంగూడ, గోపన్‌పల్లిలోని రంగనాథ స్వామి ఆలయం, రాయదుర్గంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, సాయిఐశ్వర్య కాలనీలోని ముత్యాలమ్మ, శివాలయంలో, మధురానగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం, నానక్‌రాంగూడలోని భాగ్యలక్ష్మీ ఆలయం, గౌలిదొడ్డిలోని శివాలయం, ఇందిరానగర్‌లోని ఇంటర్నేషనల్‌ శ్రీహనుమాన్‌ధామ్‌ ఆశ్రమ్‌ ఆలయంలో కార్తీకమాస పూజలకు ఏర్పాట్లు చేశారు.

మిత్రహిల్స్‌ పార్కును అందుబాటులోకి తీసుకురావాలి



హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న రవికుమార్‌, బీజేపీ నాయకులు

ఆల్విన్‌కాలనీ: మిత్రహిల్స్‌ పార్కును అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ హెచ్‌ఎండీఏ కమిషనర్‌ సిరాజ్‌ సర్ఫ్‌రాజ్‌కు శుక్రవారం బీజేపీ నేత రవికుమార్‌ యాదవ్‌ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్ర హిల్స్‌కాలనీ కమిటీతో కమిషనర్‌ను కలిశామన్నారు. హైదర్‌నగర్‌ డివిజన్‌ మిత్రహిల్స్‌లోని పార్కు వద్ద విష సర్పాలు తిరుగుతున్నాయని, దీంతో ప్రజలు భయపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్‌ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి పార్కును అందుబాటులోకి తీసుకొస్తానని తెలిపారన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లేపల్లి సీతారామరాజు, భరత్‌కుమార్‌, సుబ్బారావు, సుధాకర్‌రెడ్డి ,రమేష్‌, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను కలిసిన అసోసియేషన్‌ సభ్యులు



ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌ పరిధిలోని ఉజ్జయినీ మహంకాళి నగర్‌ కాలనీ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ సభ్యులు శుక్రవారం కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షుడు సిరిగిరి రాము, ఉపాధ్యక్షుడు బి. మాణిక్యం, జనరల్‌ సెక్రటరీ ఆర్‌. వెంకట్‌, ట్రెజరర్‌లు ఆర్‌.వి. రమణ, ఏవి. రమణ, జాయింట్‌ సెక్రటరి అంచ బాలకృష్ణ, సలహాదారులు కృష్ణ యాదవ్‌, ఆర్గనైజేషన్‌ కిరణ్‌, ఎస్‌.కరుణాకర్‌, వై. శ్రీనివాస్‌, పరశురామ్‌ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో అన్నదానం



ఆహార పొట్లాలు అందజేస్తున్న నాయకులు

ఆల్విన్‌కాలనీ: సీపీఎం కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేశ్వరి వృద్ధుల అనాథాశ్రమంలో వంద మంది అనాథలకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి పి. ధర్మారావు, కమిటీ సభ్యులు జే. బాలరాజ్‌ మాట్లాడుతూ..మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులను తీసుకొచ్చి అనాథాశ్రమంలో వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పద్ధతి మారాలని ఆయన ఈసందర్భంగా సూచించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం. శంకర్‌, జే. బాబురావు, బాలకృష్ణ, నిఖిల్‌, పోలయ్య, కిరణ్‌, సంస్థ నిర్వాహకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రేడియల్‌ రోడ్డు.. ఇబ్బందులు



రాళ్లు ఎగిరిపడి పగిలిన కారు అద్దం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్‌ మున్సిపాలిటీ పరిధిలోని ఓఆర్‌ఆర్‌-30 ఎక్స్‌టెన్షన్‌ రేడియల్‌ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే స్థానికులు భయపడుతున్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ఈ రోడ్డు మరింత ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాల కారణంగా రోడ్లపై కంకర రాళ్లు, మట్టి పడుతున్నాయి. కనీసం రోడ్లను శుభ్రం చేయకపోవడంతో భారీ వాహనాలు వెళ్లినప్పుడు రోడ్డుపై రాళ్లు వెనుక వస్తున్న వాహనాలపై పడుతున్నాయి. దీంతో కారు అద్దాలు పగిలిపోతున్నాయని తెలిపారు. దీనికి తోడు ద్విచక్ర వాహనదారులు గాయాలపాలవుతున్నారు. ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని స్థానికులు ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నా సమస్య మాత్రం పరిష్కారంకావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వివేకానందనగర్‌లో ఘనంగా సదర్‌

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ పరిధిలోని వివేకానందనగర్‌లో అల్లాపూర్‌ డివిజన్‌ శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్‌ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్పొరేటర్‌ సబిహా బేగం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కుల మతాలలకు అతీతంగా సదర్‌ను జరుపుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నర్సింగ్‌ యాదవ్‌, చిన్నబోయిన కార్తీక్‌ , దొనబోయిన మహేష్‌ యాదవ్‌, సురేష్‌ యాదవ్‌, జ్ఞానేశ్వర్‌, కొండల్‌రెడ్డి, రవీందర్‌ రెడ్డి, కమ్మరి శ్రీనివాస్‌, మురళి, యోగిరాజ్‌, ఆవుల శివయాదవ్‌, బాలరాజు యాదవ్‌, రవీందర్‌యాదవ్‌, ప్రభాకర్‌ యాదవ్‌, కనకయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలని వినతి



కౌన్సిలర్‌ అశోక్‌కు వినతి పత్రం అందజేస్తున్న అసోసియేషన్‌ ప్రతినిధులు

శంషాబాద్‌: పట్టణంలోని తొమ్మిదోవార్డు పరిధిలోని ఎస్‌ఆర్‌బీ వెంచర్‌ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అసోసియేషన్‌ సభ్యులు మున్సిపల్‌ కమిషనర్‌ బి.సుమన్‌రావు, కౌన్సిలర్‌ చెన్నం అశోక్‌లను కోరారు. ఈ మేరకు వారికి వినతి పత్రాలను సమర్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌ఆర్‌బీ వెంచర్‌ కాలనీలో మౌలిక వసతులు తామే ఏర్పాటు చేసుకున్నామని అసోసియేషన్‌ అధ్యక్షుడు నాసరయ్య, ప్రధాన కార్యదర్శి వేణు బృందం వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇకపై కాలనీలో వీధి దీపాల ఏర్పాటు, రహదారుల అభివృద్ధితో పాటు పార్కు స్థలాలు, దేవాలయాలకు కేటాయించిన భూములను మున్సిపల్‌ అధికారులు స్వాధీనం చేసుకుని పరిరక్షించాలని కోరారు.

టెలికాం అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా పోరెడ్డి బుచ్చిరెడ్డి



పోరెడ్డి బుచ్చిరెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, పక్కన రవికుమార్‌యాదవ్‌

శేరిలింగంపల్లి: టెలికాం అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్‌ ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని చే వేళ్ల పార్లమెంట్‌ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్‌ ఎం.రవికుమార్‌ యాదవ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెలికాం విభాగం పటిష్టత, అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అడ్వైజరీ బోర్డు మెంబర్‌ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధతతో పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామిరెడ్డి, జితేందర్‌, వరప్రసాద్‌, శాంతి భూషణ్‌రెడ్డి, సీతారామరాజు, వెంకట్‌ తదితరులు పాల్గొన్నారు.

హష్‌ ఆయిల్‌ విక్రయిస్తున్న మహిళ అరెస్ట్‌

రాజేంద్రనగర్‌: హష్‌ ఆయిల్‌ను విక్రయిస్తున్న ఓ మహిళను రాజేంద్రనగర్‌ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆమె వద్ద ఉన్న 231 గ్రాములు హష్‌ ఆయిల్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల సమాచారం మేరకు... బండ్లగూడ పీ అండ్‌ టీ కాలనీ ప్రాంతానికి చెందిన రహీమున్నీసా(48) కొద్దిరోజులుగా 4-5 గ్రాముల హష్‌ ఆయిల్‌ను చిన్న చిన్న బాటిళ్లలో నింపి అవసరమైన వారికి విక్రయిస్తుంది. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్‌ పోలీసులు ఆమె ఇంటిపై దాడి చేసి 60 చిన్న బాటిళ్ల హష్‌ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇటీవల రహీమున్నీసా కుమారుడు కూడా హష్‌ ఆయిల్‌ విక్రయిస్తుండగా రాజేంద్రనగర్‌ పోలీసులు పట్టుకున్నారు. మిగిలిన హష్‌ ఆయిల్‌ను తల్లి రహీమున్నీసా విక్రయిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

పొంగుతున్న మ్యాన్‌హోల్‌



రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్‌ మున్సిపాలిటీ పరిధిలోని పదోవార్డులో గత మూడురోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ప్రధానంగా ఈ మార్గంలో నిత్యం వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. మురుగునీటిలో నడవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికితోడు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్‌ చేస్తున్నారు.

భారీ వర్షం.. రోడ్లు జలమయం



లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వరదనీరు



గచ్చిబౌలి: శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి ప్రధాన రోడ్లు జలమయమయ్యాయి. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల వరకు భారీగా కురవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. ఇళ్లకు వెళ్ళే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు. గచ్చిబౌలి, కొండాపూర్‌, కొత్తగూడ, చందానగర్‌, మియాపూర్‌, మాదాపూర్‌, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.

లింగంపల్లి ఆర్‌యూబీ వద్ద రాకపోకలకు ఇక్కట్లు

శేరిలింగంపల్లి/రాయదుర్గం: శేరిలింగంపల్లి ప్రాంతంలో గంటపాటు కురిసిన భారీ వర్షానికి లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద భారీగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని వరదనీటి మళ్లింపు చర్యలు చేపట్టారు.











లింగంపల్లిలోని అలిండ్‌ ఎంప్లాయిస్‌ హౌసింగ్‌ కాలనీలో వరద నీరు

సమగ్ర సర్వేకు ప్రజల సహకారం అవసరం

నియోజకవర్గ స్పెషల్‌ ఆఫీసర్‌ దేవుజా



బచ్చుగూడెం గ్రామంలో వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

పటాన్‌చెరు టౌన్‌: సమగ్ర సర్వేకు ప్రజల సహకారం అవసరం అని నియోజకవర్గ స్పెషల్‌ ఆఫీసర్‌ దేవుజా అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్‌, బచ్చుగూడెం, ఇంద్రేశం గ్రామాలలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు బ్లాక్‌ల వారీగా ఇళ్ల వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ భాస్కర్‌ , డిప్యూటీ తహసీల్దార్‌ సంతోష్‌, ఎంపీడీఓ యాదగిరి, మండల పంచాయతీ అధికారి హరిశంకర్‌గౌడ్‌, కార్యదర్శులు కవిత, సుభాష్‌ పాల్గొన్నారు.

అధికారులకు శిక్షణ

రాజేంద్రనగర్‌: రాజేంద్రనగర్‌ సర్కిల్‌లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి శుక్రవారం ఎన్యుమరేషన్‌ బ్లాక్‌ సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని రాయల్‌ హయాత్‌ కన్వెన్షన్‌ హాల్‌లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.